సాక్షి

# ఏకీకృత సర్వీస్ రూల్స్ అమల్లో అలసత్వం వద్దు



డా.స్వామికణ్ణన్

చిత్తూరు కలెక్టరేట్ : ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలులో కూటమి ప్రభుత్వం అలసత్వం వహించకుండా తక్షణమే అమలు చేసేలా చర్యలు చేపట్టాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డా.స్వామికణ్ణన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలన్నారు. అలా కాని పక్షంలో ఎయిడెడ్ పాఠశాలల్లోని టీచర్లను ప్రభుత్వంలో విలీనం చేసుకున్నట్టే మండల, జెడ్పీ, ప్రభుత్వ స్కూళ్లలోని టీచర్లను ప్రభుత్వంలో విలీనం చేసుకుని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించాలన్నారు. పీఆర్సీ కమిటీని తక్షణమే నియమించి 30 శాతం ఐఆర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జెడ్పీ మేనేజ్‌మెంట్‌లో కారుణ్య నియామకాలు కొన్నేళ్లుగా అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. కలెక్టర్, జెడ్పీ సీఈఓతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

10/11/2025 | Mana Chittoor | Page : 9
Source : https://epaper.sakshi.com/